# జమీందారుగారి జయరాం

నేమాని వీరభద్రరావు

జమిందారుగారి దివాణంలో ఒక గొప్పమల్లుడు ప్రవేశించాడని తెలియగానే చాలమంది జనంచూడటానికి వెళ్లారు. మనిషి ఆజానుబాహువు కండలు పెరిగినశరీరం. కాని ముఖంలోమాత్రం అంత గాంభీర్యం కనబడటంలేదు. జమిందారుగారు మల్లుని తమదివాణంలో ఉంచిపోషిస్తూ ఉండాలని నిశ్చయించారు. 'దివాణంతాలూకు మల్లుడు కదా' అని ఎవ్వరూ జంకవద్దని, అతనితో పట్లుపట్టి అందరూ తమ తమ బలాబలాలు పరీక్షించుకోవచ్చునని స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమాలకు వేరు వేరు స్థలాలు దివాణంలోనే ఏర్పాటు చేయబడినాయి.

దివాణం మల్లునిపేరు 'జయరాం' జయరాంశరీరం చూసినప్పటినుంచి చాలమంది యువకులకు కసరత్తుచేసి అతనిలాగే కండలు పెంచాలన్న బుద్ధిపుట్టింది ఎక్కడచూసినా కసరత్తులే మొదలుపెట్టారు, ఒక్క నెల పూర్తిగా గడిచిందో లేదో, చాలామందికి దివాణం మల్లునితో కుస్తీపట్టి తమబలాన్ని పరీక్షించుకోవాలనిపించింది. జయరాం అందరినీ చిత్తు చేసి వదిలిపెట్టేడు. జమిదారుగారు తానే ఆపందెం, నెగ్గినంతగా గర్వపడ్డారు. ఈసంగతి చుట్టుప్రక్కల పిల్లమల్లురకు తెలిసి వెంటనే పోటీకి సిద్ధపడ్డారు వారినికూడా జయరాం సులభంగా ఓడించాడు.

ఈ విషయం జమిందారుగారికి తెలిసితృప్తితో నవ్వుకున్నారు. "దివాణం మల్లునిఎలాగ ఓడించటమా" అన్నసమస్య చాలమందికి పట్టింది. జయరాముని చూచి అసూయపడిన వారందరూ అతనిని ఓడించటానికి ఉపాయాలు అన్వేషించ సాగారు.

ఒకనాటిరాత్రి ఇటువంటివారు కొంతమంది సమావేశమైనారు. సంగతేమిటో చూద్దామని వీరయ్య కూడా చేరాడు వీరయ్యకంకాళంలా ఉంటాడు. కాని కళ్ళలోమాత్రం వింతకాంతి కనిపిస్తుంది. వీరయ్యరాక అందరికీ ఆశ్చర్యకారణం అయింది. జయరాంని ఓడించడానికి అది కాదుఇదనీ, ఇదికాదు అదనీ అనేక ఉపాయాలు సమావేశంలో చర్చించారు. వీరయ్య అన్నీవిన్నాడు. ఆఖరుకు లేచి "మిత్రులారా!" అని సంబోధించి ఇలా చెప్పాడు.

"మీరందరూ జయరాం కనపడినప్పుడల్లా ప్రేమ ఉట్టిపడేటట్లు "అన్నా, ఏం అలావున్నావు?" అని పలకరించండి 'ఏం' అని ఆశ్చర్యపోయి అడుగుతాడు. "ఆ! మరేం లేదు కొంచెం చిక్కినట్లున్నావు" అని నసిగి, జాలిపడినట్లు నటించి చల్లగా జారిపొండి. జయరాంకు ఏమాత్రం అనుమానం తట్టకుండా ఈపనిజరిపించండి. తరువాత ఏం జరుగుతుందో చూడవచ్చును "అన్నాడువీరయ్య.

ఒకరోజున జయపురంనుంచి ఒక గొప్పమల్లుడు జమిందారు గారి దర్శనానికివచ్చాడు. వెంటనే జయరాంకోసం కబురుపంపించారు. ఇరువురి బలాబలాలు పరీక్షచెయ్యటానికి ఒకరోజు నిశ్చయించబడింది. ఈవిషయం నిమిషంలో గ్రామమంతా వ్యాపించిపోయింది. వీరయ్య సలహానుసరిస్తూ ఉన్న వాళ్ళకు గుండెల్లో గుబులుగుబులు మంది సమయం మించి పోతుందనుకున్నారు. ఇకపందెంపట్టుమని పదిరోజులు లేదు. ఈ పదిరోజుల్లోనూ వీరయ్య మంత్రంపని చెయ్యాలి. ఇద్దరు మల్లులూ దివాణంలో పడితెగతింటూ కుస్తీకి తయారవుతున్నారు. ఈ దెబ్బతో తనకీర్తి, జమిందారుగారి కీర్తి దిగంతాలకు వ్యాపిస్తుందని జయరాం ఆశిస్తున్నాడు. గడువు మూడుదినాలలోకి వచ్చింది. జమిందారుగారు చెయ్యవలసిన ఏర్పాట్లుఅన్నీ చేశారు. జయరాం ఆనాడు సాయకాలం బజారు వెంట వెళ్తూఉండగా 'ఏమండీ అలా ఉన్నా'రని ఒక అపరిచితవ్యక్తి పలకరించాడు. జయరాం కళ్లురిమి "ఎలా ఉన్నాను, నీ కళ్ళకు దయ్యాంలా కనబడుతున్నానా?" అనికోపంతోగద్దించాడు ఆఅపరిచిత వ్యక్తి భయపడకుండా "అయ్యా! నేను మరొకందుకన లేదు. తమరు కొంచెం చిక్కినట్లుగా కనిపిస్తున్నారు. అందుకనిఅడిగాను" అని చల్లగా జారుకున్నాడు ఇలా మరినలుగురు అడిగేసరికి జయరాంకు నిజమేమో అనిపించింది. గుండెదిగజారిపోయింది.

(49 వ పేజీ చూడండి)

# విజ్ఞానవీధులు

"డాక్టర్"

## 199. జ్యోతిషము

నిజమా? అబద్ధమా? అని చాలామంది అనుకుంటున్నారు ఇదివరలో ఈ సందేహాన్ని గురించి రెండుసార్లు గాబోలు చర్చించాము. మరొక దృక్పథములో ఈ సమస్య ఎలాగ కనపడుతుందో ఇప్పుడు సూచిస్తాము

జ్యోతిషశాస్త్రమును దేవతలు ఋషులకు చెప్పినారని చాలామంది నమ్ముతారు కాని గ్రహాలూ, రాసులూ గురించి భారతీయులకు గ్రీకులు ఈ దేశముమీద దండెత్తి రాకపూర్వము తెలుసుననడానికి ఆధారాలు లేవు కాబట్టి జ్యోతిషము అనాదికాలపు అజ్ఞాతయుగాల్లో కాక చరిత్రకి తెలిసిన, క్రీ పూ. నాలుగో శతాబ్దాంతమందే ఆవిర్భవించిందనాలి. ఆ కాలములోని "ఋషు"లే జ్యోతిషాన్ని నేర్చి వెదజల్లియుండాలి.

పోనీ వాదముకోసము జ్యోతిషమును ప్రారంభములో ఎవరో దేవతలు చెప్పినారనుకుందాము. ఒక జాతకుని జన్మకాలము నుండి గ్రహములకు ఒక్కొక్కదానికి ఇన్నేసి యేళ్ళు చొప్పున కేటాయిస్తుంది శాస్త్రము ఆ గ్రహానికి అన్నియేళ్లూ, ఈ గ్రహానికి ఇన్నియేళ్లూ నిర్ణయించడానికి కారణము ఎవరూ చెప్పలేరు

"ఇదేమి విడ్డూరమూ!" అని అడిగితే జ్యోతిషములో చక్కని ప్రవేశముగల ఒక మేధావి చెప్పినాడు గదా, "అక్కడనే దివ్యదర్శనము ఇమిడి ఉన్నది ఆ జ్ఞానమును ఋషులు తపస్సువల్ల కనుక్కున్నారు మీరు నమ్మినారా, నమ్మండి లేకపోతే పోనీ. జ్యోతిష విజ్ఞానము మీ సైన్సు విజ్ఞానమువలె పరిశోధనశాలలో జడపదార్థాల మీద సోదాలుచేసి గ్రహించినట్టిదికాదు. ఈ పద్ధతులు జ్యోతిషముమీద పనిచేయవు" అని. నే నంటిని. "అట్లనా! అయితే మహా బాగు. మీరు నాపని మరీ సులువుచేసినారు సరే ఒక గ్రహానికి ఆరేండ్లు దశ కలదందాము. ఈ ఆరేండ్లలో జరిగే ఘటనలన్నీ ఒకేరీతిగా ఉండవు. ఈ ఘటనలలో లాభనష్టములూ, ఎగుడు దిగుడులూ ఉండును. ఈ ఫలితాలకు సర్దుకోడానికి ఆ గ్రహదశని మళ్లీ అన్ని గ్రహాలకీ పంచిపెట్టినదీ, మళ్లీ ఆ దశాంతర తునకను భాగాలుచేసి ఆ గ్రహాలకు పంచిపెట్టినదీ, ఇలాగ జ్యోతిషాన్ని ఉల్లిపాయవలె చేసిపెట్టినదీ ఋషులేనంటారా? ఇందులో ఘటనలతో లంకె పెట్టడానికి నరమానవుడు చేసిన నీరసయత్నము చక్కగా గోచరించడము లేదా?' అని ఆ వాదము అవ్యవధివల్ల ముందుకు సాగినది కాదు

ముక్కల్ని ముక్కలుగా, ఆ ముక్కల్ని మళ్లీ ముక్కలుగా కొట్టడము భారతీయ శాస్త్రకారులకు మామూలు. "వర రథ మొక్కండు వారణ మొక్కండు, తురగము లమ్ముడు కాల్బలము నేవు, రను సంఖ్యగల యదియగు బత్తి,' దీనిని మూడుపెట్ట గుణించుకోండి ఒకొక్క దళకి ఒకొక్క పేరు ఇక 'సూర్యకిరణంలో మెరిసే రేణువును 'త్రస' రేణు వన్నారు (దీనికి నిర్ణీతమగు పొడవు లేదు, అది అలాగ ఉంచండి) దీనిని గుణించుకుంటూపోతే చివరికి అంగుళము వస్తుంది ఆ అంగుళానికి ఇదీ ప్రమాణము అని నిర్ణయము లేదు ఇక అలంకార శాస్త్రము చూడండి. "గుణీభూత వ్యంగ్య భూతధ్వని, వ్యంగ్యభూత గుణీభూతధ్వని, గుణవ్యంగ్యభూత, వ్యంగ్యగుణీభూత, గుణగుణ వ్యంగ్యభూత, వ్యంగ్య వ్యంగ్య గుణీభూత" ఈ భూతము నరమానవుల వ్యవహారములో కనపడదు. అదీ మమ్మటాచార్యుని గొప్ప స్తనశాస్త్రపరీక్ష కాదాయిది? ఇంతమంది ఆలంకారికులూ రాసినవి వల్లించిన మహానుభావులు "మాతులుంగ లవంగ లుంగ చూతకేతకీ " అని చెట్ల పేర్లన్నీ ఏకరువుపెట్టి దాన్ని అడివి అన్నారు "భిల్లీభల్లలులాయక. " అని జంతువుల పేర్లన్నీ జాబితా వేశారు; అవి ఆ అడివిలో వున్నాయట జలచరాలన్నీ సముద్రము కానీ చవిటిపఱ్ఱ కానీ అందులో ఉండవలసిందే!

ఈ రకపు కృతక కల్పన జ్యోతిషములో కనబడుతోందంటాను. "జరిగిపోయిన ఘటనను జ్యోతిషమువల్ల వివరించవచ్చును, భవిష్యత్తును సరిగా చెప్పలేమ"ని మా గురుతుల్యులొకరన్నారు. జరిగిపోయినదానిని వివరించే నేర్పు జ్యోతిష మెలాగు అవుతుందీ? మన దేశభక్త పరిశోధకులు "అణుశక్తి ఆయుర్వేదజ్ఞు లెన్నడో ఎరుగుదుర"నీ కాంతితరంగమూలకముగా ప్రసరించుచున్న "భుజనగమితా స్న ప్తరథ్యాః" అన్న వాక్యమనీ దంచేస్తున్నారే, ఈ పరిశోధన కెంత ఉపయోగమో గడిచినదానిని వివరించడమూ అంతే ఉపయోగము.

"జ్యోతిషము శాస్త్రము నిజమూ శాస్త్రజ్ఞులబద్ధమూ" అన్నారు మరియొకరు ఏతావాతా ఫలితమొకటే. "గడచినదానిని చెప్పవచ్చు" నన్న వాదానికి సూత్రాతారమే ఈ వాదము.

"నీకు రపేమని సరిపోయే ఫలితము చెపితే? అప్పుడేమంటావూ?" అన్నాడింకొక మిత్రుడు "నాకా ఫలితాలు చెప్ప నక్కరలేదంటాను అయ్యేది ఎలాగూ జరిగిపోతుంది తెలుసుకుని లాభమేమిటి?" అన్నాను అయితే ఇది సూటి అయిన జవాబుకాదు అసలు జవాబిది "అలాగ చెప్పినాయనే తిప్పి చెబితే ఏమంటావూ" అని నన్ను ఒకాయన "పడమటికి కాదు తూర్పుకి నీ దూరప్రయాణ మ'న్నాడు. అది అలానే జరిగింది తర్వాత నువ్వు నెంగా పదిహేను రోజుల్లో ఊరూ ఉద్యోగమూ మారతా వన్నాడు ఇది అబద్ధమాయె. బొమ్మో బొరుసో, ఏదో ఒకటి పడుతుంది జ్యోతిషము దెబ్బ గుడ్డెద్దు తాపు ఇక నిజమంటే ఏమిటి? ★

## జమీందారుగారి జయరాం

(47 వ పేజీ తరువాయి)

కుస్తీలుపట్టేస్థలం చక్కగా అలంకరించబడింది. తండోప తండాలుగా జనంవచ్చారు. ఇంత గొప్ప సంగతి తన ఆధ్వర్యాన జరుగుతున్నందుకు, జమిందారుగారు చాలా సంతోషిస్తున్నారు.

ప్రేక్షకులందరూ కుతూహలంతో చూస్తున్నారు మల్లుల వైపు. జయరాం ఒకటిరెండుసార్లు క్రింద పడగానే ప్రేక్షకలోకంనుంచి హర్షధ్వానులు వచ్చినాయి. జయపురం మల్లుడు క్రిందపడినప్పుడు అందరూ ఆతృతతో చూస్తున్నారు. చివరకు జయపురం మల్లుడు జయరాంను చిత్తుచేశాడు. ప్రేక్షకులలోనుంచి ఒక్కసారి జమిందారు గారి జయరాం, "రాంరాం" అన్నధ్వానులు మిన్ను ముట్టినాయి. జయరాం ఎందుకు ఓడిపోయినాడో జమిందారుగారికి అర్థంకాలేదు. ★